

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# యువతే వికసిత్ భారత్‌కు బలం

- తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా
- క్రీడలతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు
- క్రీడాకారులకు పేదరికం అడ్డుకాకూడదు : ఎంపీ డీకే అరుణ
- అట్టహాసంగా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ ముగింపు వేడుకలు



గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా మొదటి బహుమతి అందుకుంటున్న మక్తల్ వాలీబాల్ గర్ల్స్



మాట్లాడుతున్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 24, ప్రభాతవార్త :** యువతే బలమైన, ప్రగతి శీల దేశ నిర్మాణానికి నిజమైన శక్తి అని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం ద్వారా బలమైన భారత దేశ నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా స్టేడియం గ్రౌండ్ లో పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించినప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్-2026" బహుమతి పంపిణీ కార్యక్రమంకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ క్రీడలువ్యక్తిత్వ వికాసానికి, టీమ్ స్ఫూర్తినీ పెంపొందించడానికి, ఓర్పు, క్రమశిక్షణను అభివృద్ధి చేయడానికి కీలకమని పేర్కొన్నారు. యువతలో ఉన్న ఉత్సాహం, పట్టుదల దేశ అభివృద్ధికి బలమైన పునాది వేస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రతిభను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ తరహా క్రీడా ఉత్సవాలు సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా వంటి కార్యక్రమాలు క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రతిభను గుర్తించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నా యని గవర్నర్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతలో క్రీడలు కేవలం పతకాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి, జాతీయ ఐక్యతకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోని ప్రతి బాలబాలికకు క్రీడల్లో రాణించే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యోగా, యుద్ధ కళలు వంటి భారతీయ సంప్రదాయాలు శరీరం, మనస్సు, ఆత్మల సమతుల్యతను పెంపొందించి శ్రేష్ఠత సాధనకు దోహదపడతాయని గవర్నర్ తెలిపారు. జాతీయ విద్యా విధానం-2020లో క్రీడలను ప్రధాన స్రవంతి విద్యలో భాగం చేయడం ద్వారా భవిష్యత్ విజేతలను తీర్చిదిద్దే దిశగా ముందడుగు పడిందన్నారు. విజేతలందరికీ అభినందనలు తెలిపిన గవర్నర్, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, కోచ్‌లు, తల్లిదండ్రులు, యువ క్రీడాకారులను ప్రత్యేకంగాఅభినందించారు. ప్రతిభను ప్రోత్సహిస్తూ, క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ బలమైన, ఐక్య భారతదేశ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, నగర మేయర్ మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా మధుసూదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుశ్రీ ఎన్. రామచందర్ రావు, ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ పార్లమెంట్ ఇంచార్జి జనార్ధన్ రెడ్డి, అంతర్జాతీయ మహిళా క్రికెటర్లు దయానా డేవిడ్, గోంగిడి త్రిషరెడ్డి, మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెటర్ త్రిషపూజిత, ఇతర ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు. అంతకు ముందు ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్-2026 బహుమతుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌కు వచ్చిన రాష్ట్ర గవర్నర్‌కు ఎంపీ డికె అరుణ, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ డి జానకి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

### క్రీడలతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం : ఎన్. రాంచందర్ రావు

దేశ భవిష్యత్తును నిర్మించే యువత శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని, స్వస్థ భారత్ ఫిట్ ఇండియా నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.."మహబూబ్‌నగర్ వేదికగా యువ క్రీడాకారుల ఉత్సాహం మధ్య ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతలో భాగంగా 2020లో తీసుకువచ్చిన నూతన విద్యా, క్రీడా విధానాలు నేడు దేశవ్యాప్తంగా అద్భుత ఫలితాలను ఇస్తున్నాయి. ఇటీవలి కాలంలో కొంతమంది యువత మత్తు పదార్థాల (డ్రగ్స్) బారిన పడుతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. యువతను వ్యసనాల నుండి దూరంగా ఉంచి, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు క్రీడలే ఉత్తమ మార్గమని హితవు పలికారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా, పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. నశా ముక్త్ భారత్' ఆత్మనిర్భర్ భారత్" 2047 నాటికి వికసిత భారత్" లక్ష్యాలను సాధించడంలో యువత కీలక పాత్ర పోషించాలని ఉద్ఘాటించారు.

### క్రీడాకారులకు పేదరికం అడ్డుకాకూడదు: ఎంపీ డీకే అరుణ

గ్రామీణ ప్రాంతాలలో యువతను క్రీడారంగంలో ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచనల మేరకు సంసద్ ఖేల్ మహోత్సవ్ ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని ఎంపీ డీకే అరుణ అన్నారు. క్రీడారంగంలో రాణించేందుకు..యువతకు ఆర్థికస్థోమత అడ్డంకి కాకుండా అందరం సహకరించాలని, పేదరికం, అంగవైకల్యం సైతంఓడించి.. ప్రపంచ స్థాయి వేదికలపైరికార్డులు సృష్టించిన క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని యువత క్రీడారంగంలో రాణించాలని అన్నారు. యువత చదువులతో పాటు క్రీడలుపై ప్రత్యేక దృష్టి సాధించడంతో దేశానికి పతకాలను సాధించడంతో పాటు శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, మరింత ధృఢ విశ్వాసం కలుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రీడాకారులనుప్రోత్సహించేందుకు ఖేలో ఇండియా, నేషనల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఫండ్స్, పెన్షన్లద్వారా ప్రోత్సహిస్తుందని గుర్తు చేశారు. భవిష్యత్‌లో గ్రామ, మండల స్థాయిలలో కూడా మరిన్ని క్రీడాకార్యక్రమాలు నిర్వహిస్తానని, క్రీడారంగంలోఆసక్తి కల్గిన క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా చొరవ చూపుతూ.. ప్రోత్సాహకం అందిస్తామని ఎంపీ డీకే అరుణ అన్నారు. ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన మెయిల్, అరబిందో, హెటిరో, నాట్కో, సూర్య చంద్ర ఫండేషన్ సహకారం అందించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీజిల్లాఅధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మేయర్ మమత, ముచ్చర్లపల్లి జనార్దన్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, నవీన్ రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్ చేతుల మీదుగా మొదటి బహుమతి అందుకుంటున్న మహబూబ్‌నగర్ వాలీబాల్ బాయ్స్

# శంఖారావం పూరిస్తున్నాం



అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- పాలమూరు నుంచి మరో ప్రజా పోరాటం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు పూర్వాపరాలు
- తెలంగాణ సమాఖ్య ఆధ్వర్యంలో అఖిల పక్ష సమావేశం
- పాల్గొన్న ఎమ్మెల్సీ కోదండరాం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** పాలమూరు గడ్డ నుంచి మరో ప్రజా పోరాటానికి శంఖారావం పూరిస్తున్నామని, మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా ఈబిల్లులను తీసుకు వచ్చిందని ప్రభుత్వ విప్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. మహబూబ్ నగరంలోని బృందావన్ క్లాసిక్ గార్డెన్‌లో తెలంగాణ సమాఖ్య ఆధ్వర్యంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్లుల వల్ల దక్షిణాది రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు, పంజాబ్ వంటి ప్రాంతాలకు నష్టం జరిగే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఈ బిల్లునుఅడ్డుకున్నాయని తెలిపారు. 2023లో మహిళా బిల్లు ఆమోదం పొందినప్పటికీ, దాని అమలును 2034కు వాయిదావేయడం సరైంది కాదని, వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మరియు మిత్ర పక్షాలు డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ లాభం కోసం ఈ బిల్లులను తీసుకువచ్చారని విమర్శిస్తూ, మహిళల ఓట్లు దక్కించుకోవడమే కేంద్ర లక్ష్యమని ఆరోపించారు. ఈ బిల్లు ఆమోదమైతే దేశ ఐక్యతకు ప్రమాదమని హెచ్చరించారు. దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల మనోభావాలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర అనంతరం జనాభాకు అనుగుణంగా రాజకీయ వాటా" అనే సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చారని తెలిపారు. తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, కులగణన ద్వారా చట్టబద్ధంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు. డీలిమిటేషన్ జరిగితే బీసీల రిజర్వేషన్లు దశాబ్దాల పాటు ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు రాజకీయ అధికారంలో భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మహిళా బిల్లు ప్రస్తుత పార్లమెంట్ సీట్లలోనే 33శాతం రిజర్వేషన్‌తో వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేస్తుందని అన్నారు. బీజేపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిస్తూ, సోషల్ మీడియా ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో మహబూబ్‌నగర్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సమావేశాలు నిర్వహించి ఉద్యమాన్ని తెలంగాణ నుంచి దేశవ్యాప్తంగా విస్తరించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. దక్షిణ భారత రాష్ట్రాల హక్కులను కాపాడేందుకు, డీలిమిటేషన్‌లో న్యాయం -మిగతా 4లో..

# బోర్డర్ చెక్‌పోస్టుల ఏర్పాటు

- వరి అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు
- విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- నారాయణపేట జిల్లా ఎస్పీ డా.వినీత్





బోర్డర్‌లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసిన దృశ్యం

**నారాయణపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో యాసంగి (రబీ) సీజన్ లో వరి కొనుగోళ్ల సందర్భంగా అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా పరిధిలో మొత్తం ఆరు బోర్డర్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.వినీత్ తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుండి తెలంగాణకు వరి ధాన్యం అక్రమంగా రాకుండా, అలాగే రాష్ట్రంలోని పీడీఎస్/సీఎంఆర్ బియ్యం ఇతర రాష్ట్రాలకు తరలింపును నిరోధించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో జలాల్పూర్ (నారాయణపేట), కాన్కుర్తి (దామరగిద్ద), చేగుంట (కృష్ణ మండలం), కృష్ణ బ్రిడ్జి (కృష్ణ), సమస్తాపూర్ (ఉట్కూర్), ఉజ్జెల్లి (మాగనూరు) ఈ చెక్‌పోస్టుల వద్ద పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కట్టు దిట్టమైన నిఘా ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమ వరి రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసు కోవాలని ఆదేశించారు చెక్‌పోస్టుల ద్వారా వెళ్లే ప్రతి వాహనానికి సంబంధించిన ఈవే బిల్, ఇతర రవాణా పత్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, అనుమతులు లేనివాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి వాహనం రిజిస్ట్రేషన్ నంబర్, డ్రైవర్ వివరాలు, గమ్య స్థానం వంటి సమాచారాన్ని నమోదు చేయాలని ఆదేశించారు. వరి వ్యాపా రంలో పాల్గొనే వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. బోర్డర్ గ్రామాల ద్వారా అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక పహారా ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్ఓలు చెక్‌పోస్టుల పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, విధుల్లో ఉన్న సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు. జిల్లా ప్రజలు కూడా సహకరించి అనుమానాస్పద వాహనాలులేదా అక్రమ వరి రవాణా గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# పోలీసుల చాకచక్యం

- దొంగతనం కేసు ఛేదన
- నిందితులు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన మహబూబ్‌నగర్ రూరల్ సిఐ గాంధీ నాయక్



వివరాలు వెల్లడిస్తున్న రూరల్ సీఐ గాంధీ నాయక్

**మహబూబ్‌నగర్ క్రైమ్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన దొంగతనానికి సంబంధించిన కేసును పోలీసులు ఛేదించి వివరాలు వెల్లడించారు. రూరల్ సీఐ గాంధీనాయక్ తెలిపిన వివరాల ప్రకారం..ఏప్రిల్ 4న అర్ధరాత్రి సమయంలో మహబూబ్‌నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ, పిస్తా హౌస్ సమీపంలో బాధితుడు శ్యామసుందర చారి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదు చేసిన అనంతరం జిల్లాఎస్పీ డి.జానకీ మూడు ప్రత్యేక బృందాలను -మిగతా 4లో..

# ప్రజాసమస్యలపై వెంటనే స్పందించాలి

- తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు
- పార్కుల అక్రమణలు గుర్తించాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశంలో అధికారులకు ఆదేశాలు



హాజరైన జిల్లా అధికారులు



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ కుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్24, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించాలని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిఅధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -99 రోజుల కార్యక్రమం" అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేయెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తతో కలిసివివిధ శాఖల అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు99 రోజుల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. గత రెండున్నర సంవత్స రాల పాలనలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఆ పథకాల లబ్ధి ప్రజలకు సమర్థంగా చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అధికారులు బాధ్యతతో పని చేస్తూ, తమ శాఖల పరిధిలోని సమస్యలనువెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా ఎత్తైన ప్రాంతాలకు నీటి సరఫరాలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించా లని, అవసరమైన చోటబోర్లు త్రవ్వడం, ఫ్లషింగ్ పనులకు నిధుల ప్రతిపాద నలు సమర్పించాలని తెలిపారు. నగరంలో ప్రతిరోజు సేకరించే సుమారు 100మెట్రిక్ టన్నుల గార్బేజ్ వల్ల మీథేన్, రసాయనాల ప్రభావంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. దీనికి పరిష్కా రంగా బయో మైనింగ్ చేపట్టేందుకు ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించాలనిరెవెన్యూ, మున్సిపల్ అధికారులకు సూచించారు. మురుగునీటి పారుదల కోసం మంజూరైన3ఎస్.టి.పీల పనులను త్వరితగతిన ప్రారంభించాలని, అవసరమైన స్థల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నగరంలోని పార్కులపై ఆక్రమణలను గుర్తించి, వాటిని రక్షించేందుకు బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. కళాభారతి ఆడిటోరియం నిర్మాణ ప్రగతిపై కూడా సమీక్షించారు. వైద్య శాఖలో మందుల కొరత లేదని అధికారులు తెలిపారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, పీహెచ్‌సీలు, అర్బన్ పీహెచ్‌సీల లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. అన్ని శాఖల పనితీరును సమీక్షించేందుకు ప్రతి నెలా సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు విప్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, బిల్లుల చెల్లింపుల గురించి సమీక్షించారు. రవాణా, పోలీస్, ఆర్‌బి శాఖ ద్వారా అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా నిర్వహించిన కార్యక్రమాలను అభినందించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

- కేంద్ర, రాష్ట్ర నిధులతో అమలవుతున్న పథకాల వివరాలు పక్కాగా అందించాలి
- బ్యాంకింగ్ వ్యవస్థ ప్రజల ఉపాధి అవసరాలకు మరింత సమర్థవంతంగా స్పందించాలి
- నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి





దిశ సమావేశంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ ఎంపీ డా.మల్లు రవి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్24 ప్రభాతవార్త:** వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో జాప్యానికి తావులేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఉపాధి సృష్టి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలులో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ(దిశా) కమిటీ చైర్మన్ డా. మల్లు రవి, పేర్కొన్నారు. ఆయన అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో దిశా సమావేశానికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు అమరేందర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్‌చంద్ర, పాల్గొన్నారు. ఎంపీ డా. మల్లు రవి మాట్లడుతూ.. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ (పీఎంఈజీపీ) వంటి పథకాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో యువ తకు స్వయంఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఈ నేపథ్యంలో ప్రతి బ్యాంకు తమ పరిధిలో ఉన్న లబ్ధిదారులకు ఎమ్ఎస్ఎంఈలకు ప్రాధాన్యతనిస్తూ రుణాల మంజూరులో వేగం పెంచాలని చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుందని పేర్కొంటూ, ప్రధానమంత్రి ముద్ర యోజన (ముద్ర యోజన), ప్రధానమంత్రి విశ్వకర్మ (పీఎం విశ్వకర్మ) వంటి పథకాల కింద అర్హులైన వారికి తక్షణమే రుణాలు అందించాలన్నారు. బ్యాంకర్లు కేవలం రుణాల మంజూరుకు మాత్రమే పరిమితం కాకుండా, లబ్ధిదారులకు మార్గదర్శకత్వం కూడా అందించాలని సూచించారు. వ్యాపార ప్రణాళికలు రూపొందించడం, రుణ వినియోగం, తిరిగి చెల్లింపు విధానాలపై అవగాహన కల్పించడం ద్వారా స్థిరమైన ఉపాధి -మిగతా 4లో..

# ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతావా..

- నల్లమట్టి అమ్ముకోలేదని నేను..
- ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానన్నా నువ్వు కురుమూర్తి స్వామి సాక్షిగా ప్రమాణం చేద్దామా..
- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

**దేవరకద్ర, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** గప్లత్‌గా గెలిచిన ఎమ్మెల్యే మాటలు సరిగ్గా మాట్లాడడం నేర్చుకో అని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హాల్లో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవకాశం ఇచ్చారని మొదట్లో మిమ్మల్ని ఏమనలేదన్నారు. మా మీద అబద్ధాల ప్రచారాలు చేస్తున్నారు రాజకీయాల్లోకి చదువుకున్న వాళ్ళు వస్తే ప్రజలకు మంచి జరుగుతుందని భావిస్తాం. సివిల్ ఇంజనీర్‌గా నా సొంతంగా ఆలోచించి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా 11 గ్రామాలకు సాగునీరు అందించామన్నారు పెద్దవాగు ఊగ చెట్టు వాగుల మీద 36 చెక్ డ్యాముల నిర్మాణం చేశాం, రెండు వాగులను సజీవంగా ఉంచినాం, అతి తక్కువ ఖర్చుతో బండరుపల్లి వద్ద చెక్ డాంనిర్మించామని తెలిపారు. కర్వెన రిజర్వాయర్ పాలమూరు ప్రాజెక్టు డిజైన్లో లేదు సొంతంగా అక్కడ తిరిగి అక్కడ -మిగతా 4లో..

# ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మృతి చెందిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల ఆర్టీసీ కార్మికులు బస్సు డిపో దగ్గర చేస్తున్న నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనిశంకర్‌గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం వెంటనే శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రకటించాలన్నారు. తన వంతుగా ఆర్టీసీ కార్మికుడు డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి 1లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు లో ఆర్టీసీ కార్మికులు కీలక పాత్ర పోషించారన్నారు. ఆర్టీసీ కార్మికులు ఏ ఏ సమస్యలతో అయితే సమ్మెను -మిగతా 4లో..

## వరి కొనుగోలు కేంద్రాలను
# సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో

**కోయిలకొండ ఏప్రిల్ 24, ప్రభాతవార్త;** వరి కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో ధనుంజయ్ గౌడ్ రైతంగానికి సూచించారు. శుక్రవారం కోయిలకొండ మండలంలోని పెరికి వీడు, అంకిళ్ళ, వింజమూర్, ఇబ్రహీం నగర్, తదితర గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకొని వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు చెంతకే వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. మండల సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్యపాల్ రెడ్డి, పిట్ల శేఖర్, పేట నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఎం. రామస్వామి ,పెరికివీడు గ్రామ సర్పంచ్ సురేఖ శ్రీను, నాయకులు మడుగు వెంకటయ్య, రాజు నాయక్ తండ సర్పంచ్ రాము నాయక్, ధన్పాల్ రెడ్డి, రవి నాయక్ సింగిల్ విండో సొసైటీ కార్యదర్శి శ్రీరామ్, సిబ్బంది భాస్కర్, మాంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.


వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

**ఆత్మకూర్ ఏప్రిల్ 24, ప్రభాతవార్త;** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలు పొందేందుకుగాను ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ అకాడమిక్ డైరెక్టర్ మీర్జా అన్వర్ బేగ్, మీరు జాగ్రత్తగా తదితరులు ప్రభుత్వ వార్తాకు తెలిపారు. 2026. 27. విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి మైనారిటీ పాఠశాలల్లో కేవలం మైనారిటీలకే కాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టి కేటగిరీలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు సైతం ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని వారు మైనారిటీ గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఏటా ఒక లక్ష యాభై వేల రూపాయల చొప్పున వెయించి, ఉచిత విద్యను కొనసాగిస్తున్న నేపథ్యంలో మైనారిటీ ఇతర పాఠశాలల్లో బిసి, వెనుకబడిన తరగతుల వారు చేసుకునేందుకు ఈనెల 30వ తేదీ వరకు అవకాశం ఉందని వారు వివరించారు.

# క్రీడలతో శారీరక-మానసిక వికాసం
### స్పోర్ట్స్ ఆఫీసర్ రవికుమార్

**ధన్వాడ, ఏప్రిల్24 ప్రభాతవార్త :** క్రీడలువిద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా పెంపొందిస్తాయని గిరిజన గురుకుల స్పోర్ట్స్ ఆఫీసర్ రవికుమార్ తెలిపారు. శుక్రవారం ధన్వాడ మండలం కొండాపూర్ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులతో మాట్లాడి క్రీడా అంశాలు, నైపుణ్యాలను అడిగి తెలుసుకున్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఎం. రాజారాం స్పోర్ట్స్ ఆఫీసర్ రవికుమార్‌ను శాలువా, మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సాంబ్యానాయక్, నెట్‌బాల్ కోచ్ డాక్టర్ రాంమోహన్ గౌడ్, పీఈటీ ఆంజనేయులు, పీడీ రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిద్రలోనే వ్యక్తి పరలోకానికి..

**నవాబుపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** భార్య పిల్లలు బంధువుల పెళ్లికి వెళ్లడంతో ఒంటరిగా ఇంట్లో నిద్రిస్తున్న వ్యక్తి మృతి చెందాడు. ఈ హృదయవిదారక ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. భార్య బంధువుల పెళ్లికి వెళ్లడంతో ఒంటరిగా ఇంట్లో నిద్రించిన 66 ఏళ్ల వృద్ధుడు, ఆ నిద్రలోనే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. మూడు రోజుల తర్వాత ఆ ఇంట్లో నుంచి వచ్చిన దుర్వాసన రావడంతో ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామానికి చెందిన కోడిగంటి చంద్రయ్య(66) భార్య చెన్నమ్మ మంగళవారం బంధువుల పెళ్లికి వేరే ఊరెల్లింది. దీంతో చంద్రయ్య రాత్రి భోజనం ముగించుకుని, గ్రామ చివరన ఉన్న తన సొంత ఇంట్లో ఒంటరిగా పడుకున్నాడు. ఆయన ఇల్లు కూడా ఊరి చివరన ఉండటంతో మూడు రోజుల పాటు ఆయన కనిపించకపోయినా ఎవరూ గమనించలేదు. శుక్రవారం ఆ దారిన వెళ్తున్న ఓ వ్యక్తికి చంద్రయ్య ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో అనుమానం వచ్చింది. వెంటనే చుట్టుపక్కల వారికి చెప్పడంతో అంతా కలిసి తలుపులు తీసి చూడగా అక్కడ పడకపై చంద్రయ్య విగతజీవిగా పడి ఉన్నాడు. నిద్రలోనే గుండెపోటుతో ఆయన మరణించి ఉంటాడని గ్రామస్తులు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న భార్య చెన్నమ్మ, పిల్లలు హుటాహుటిన ఇంటికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు.

## ఆర్టీసీ సమ్మె ప్రభావం..
# ఎక్కడికక్కడ నిలిచిపోతున్న బస్సులు

**దామరగిద్ద, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** ఆర్టీసీ కార్మి కుల సమ్మె కారణంగా రవాణా సేవలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. సమ్మె నేపథ్యంలో ప్రైవేటు వ్యక్తులతో బస్సులను నడిపిస్తున్నప్పటికీ, వారికి సరైన అనుభవం లేకపోవడం వల్ల బస్సులు మార్గ మధ్యలోనే నిలిచిపోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దామరగిద్ద మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల సమీపంలో మద్దూరు-నారాయణ పేట మార్గంలో ప్రయాణిస్తున్న ఒక బస్సు అకస్మాత్తుగా మొరాయించింది. దీంతో బస్సును అక్కడికక్కడే ఆపి, ప్రయాణికులను దిగవేశారు. ఈ ఘట నతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమ్మె ప్రభావంతో ఇలాంటి సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి, రవాణా సేవలను సాధారణ స్థితికి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.



మార్గమధ్యలోనే నిలిచిపోయిన బస్సు

# జనాభా లెక్కల స్వీయ గణనకు అవకాశం

**గద్వాల ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** జనాభా గణన 2027కు సంబంధించి మొదట ఇండ్ల గణన చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 26 నుంచి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించినట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు జిల్లా ప్రధాన జనగణన అధికారి లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలే తమ వివరాలను సొంతంగా సంబంధిత వెబ్సైట్లో నమోదు చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉన్నందున ఈ అవకాశాన్ని వినియోగించుకుని సులభంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఇందుకుగాను మొదట హెచ్‌టిటిపిఎస్:// సిఈ. సిఈఎన్ఎస్‌యుఎస్. జిఓవి. ఐఎన్ లింకును ఓపెన్ చేసి సెల్ఫ్ ఎన్యూమరేషన్ (హెచ్‌ఎల్‌ఓ) లాగిన్ వద్ద తెలంగాణ ఎంపిక చేసి, క్యాప్చ ఎంటర్ చేసి వెరిఫై, ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలనీ వచ్చిన ఓటిపి ఎంటర్ చేసి వెరిఫై, ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. తరువాత వాళ్లకు నచ్చిన భాషను ఎంచుకోవచ్చన్నారు. వారి జిల్లా, పట్టణం/గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలని సూచించారు. తర్వాత తమ మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి, వారి ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలన్నారు. అనంతరం హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ఈఐడి వస్తుందని చెప్పారు. దాన్ని స్క్రీన్‌షాట్ లేదా నోట్ చేసుకుని భద్రపరచాలన్నారు. మే 11 తరువాత మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఎస్ఈ ఐడి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

# హిందు సమ్మేళనం కరపత్రం విడుదల
### నర్వలో హిందూ సమ్మేళనానికి జోరుగా ప్రచారం

**నర్వ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** ఈ నెల 28 నర్వ మండల కేంద్రం లో నిర్వహించే హిందూ సమ్మేళన గోడ పత్రికను నర్వ మండల హిందూ సమ్మేళన కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, హిందూ హిందూ సమాజ ఐక్యత, ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 28వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటలకు నర్వ మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్ ప్రాంగణంలో ఈ సమ్మేళనం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండల ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాజకీయాలు వేరు, హిందుత్వం వేరు, పార్టీలు వేరు, మన సమాజం ఒక్కటే అనే నినాదంతో అందరూ భేదాభిప్రాయాలు పక్కన పెట్టి ముందుకు రావాలని కోరారు. హిందూ ఐక్యతే శక్తి, సంస్కృతే గౌరవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిలపడానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# చదువుతోపాటు నైపుణ్యాభివృద్ధి అవసరం

**గద్వాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** యువత తాము ఎంచుకున్న రంగంలో రాణించాలంటే చదువుతోపాటు ఆయా రంగాలపై నైపుణ్య అభివృద్ధి ఎంతో అవసరమని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో శుక్రవారం గద్వాల ఏటిసి (అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్) వద్ద విద్యావంతులైన నిరుద్యోగ యువతకు నైపుణ్య అభివృద్ధిపై ఇస్తున్న శిక్షణ, ఉపాధి అవకాశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు తో కలిసి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు చేస్తున్న వృత్తులు, వ్యవసాయం, తదితర పనులకు ఖాళీ సమయాల్లో సహకరిస్తే వారికి ఆయా రంగాలపై పట్టు రావడమే కాక సామాజిక పరిస్థితులపై అవగాహన కలుగుతుందన్నారు. ఏటిసిలో ఇస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉన్నత చదువుల అనంతరం విద్యార్థులు ఉద్యోగాలు వచ్చే వరకు ఖాళీగా ఉండకుండా ఏదో ఒక పని చేస్తూ ఉంటేనే మెదడు చురుగ్గా పనిచేస్తుందని, తద్వారా ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉండవచ్చున్నారు. ప్రభుత్వం యువతకు ఉపాధి చూపేందుకు కల్పిస్తున్న వివిధ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగడమే కాక మంచి పౌరులుగా పేరు తెచ్చుకోవాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు మాట్లాడుతూ సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలపై విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామన్నారు. గద్వాలలో ఏర్పాటు చేసిన ఏటీసీలో 172 సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో కూడా త్వరలో ఏటిసి ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. ఒకప్పుడు ఇంజనీరింగ్ చదువులకు డిమాండ్ ఎక్కువగా ఉండేదని ప్రస్తుతం పాలిటెక్నిక్ కోర్సులతోనూ మంచి ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉండడంతో విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. యువత ఏఐ టెక్నాలజీపై కూడా అవగాహన పెంపొందించుకుంటే సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. తాము ఒకరి వద్ద పనిచేయడమే కాక సబ్సిడీ రుణాలతో సొంతంగా వ్యాపారాలు చేస్తూ, పరిశ్రమలు స్థాపిస్తూ ఎంతోమందికి ఉపాధి కల్పించేలా విద్యార్థులు ఎదగాలన్నారు. అంతకుముందు ఏటీసీలో వివిధ అంశాలపై ఇస్తున్న శిక్షణ గురించి విద్యార్థులకు అక్కడి ట్రైనర్స్ అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, డీఈవో విజయలక్ష్మి, డిడబ్ల్యుఓ సునంద, ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వరగౌడ్, డిఐఈఓ హృదయ రాజ్, ప్రత్యేక అధికారి నూకరాజు, ఏఎస్సిడిఓ నాగరాజు, వివిధ కళాశాలల ప్రధానాచార్యులు, వసతి గృహ వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ


శిక్షణ ఉపాధి కార్యక్రమానికి హాజరైన, నిరుద్యోగులు, విద్యార్థులు

# మాజీ మంత్రిని విమర్శిస్తే ఊరుకునేది లేదు: మాజీ ఎంపిపి

**ఖిల్లాగణపురం ఏప్రిల్24, ప్రభాతవార్త :** ఖిల్లా గణపురం మండలం తో పాటు వనపర్తి నియోజకవర్గానికి సాగునీరు తీసుకురావడానికి కృషిచేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ని విమర్శిస్తే ఊరుకునేది లేదని తాజా మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ కరువుతో అలమటించిపోతున్న వనపర్తినియోజకవర్గాన్ని కల్లారా చూసి ఓరైతుబిడ్డగా నియోజకవర్గానికి సాగునీరు తేవడానికి 2018 లో ఎమ్మెల్యేగా ఓడిపోయిన కూడా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఉన్న నీటి కేటాయింపుల కంటే అదనంగా 20 టీఎంసీల నీటిని మంజూరు చేయించి మంగనూరు దగ్గర ఉన్నటువంటి కెనాల్ నుండి బ్రాంచ్ కెనాల్‌ను ఏర్పాటు చేసి గణపురం మండలంతో పాటు గోపాల్పేట మండలానికి సాగునీరు తీసుకొచ్చారని దాంతో గోపాల్పేట పెద్దమందడి గణపురం మూడు మండలాలు సస్యశ్యామలమయ్యాయని దాదాపు లక్ష ఎకరాలకు పైగా సాగునీరు తీసుకువచ్చి పంటలు పండడానికి కృషి చేశారన్నారు. నిరంజన్ రెడ్డి అవినీతిపరుడు పెబ్బేరు సంతను కొల్లగొట్టారు వనపర్తి లో రాజా భూములను కొల్లగొట్టారు అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని ప్రభుత్వం వచ్చి 30 నెలలు గడిచినా కూడా ఎక్కడ అవినీతిని నిరూపించలేకపోయారని ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడానికి 10 శాతం పర్సంటేజీ డబ్బులు వసూలు చేస్తున్నట్లు నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిన విషయమే అన్నారు. ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఘనపురం మండల కేంద్రంలో ముంపు రైతులకు ఒక ఎకరాకు 25 లక్షల వరకు ఇప్పిస్తామని హామీ ఇచ్చారని అలా వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి కనీసం ఇప్పుడు ఇస్తామన్నా 12 లక్షల అరవై వేల రూపాయలు వెంటనే ఇచ్చి రైతులను ఆదుకోవాలని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాళ్ల కృష్ణయ్య, కృష్ణయ్య గౌడ్, సురేందర్, నల్లమొద్ది రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బెస్త గోపాల్, తిరుమలేష్, ఆంజనేయులు గౌడ్, పలువురు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు

# శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**లింగాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో లింగాల హైస్కూలు క్రీడా మైదానంలో శుక్రవారం వేసవి కబడ్డీ, వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని సర్పంచ్ పూజారీ ఈశ్వరమ్మ వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి విద్యార్థులు ఎండలో తిరగకుండా ఉదయం వేళలో ఈ కబడ్డీ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు అలవారుతాయని అన్నారు. విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొని క్రమశిక్షణతో మెలుగుతూ కోచ్ లు అబ్దుల్లా, సౌడమోని ఉమ చెప్పేమెలుకువలను నేర్చుకొని క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. క్రీడా సామాగ్రి సరైనపద్ధతిలో వినియోగించుకోవాలన్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యం మానసిక వికాసానికి దోహద పడతాయని అన్నారు. వేసవి కాలంలో ఎండకు తిరగడం వల్ల కలిగే అనర్థాలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరిస్తూ పిల్లలను సకాలంలో శిబిరానికి పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. కోచ్ ఎండి అబ్దుల్లా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి వేసవి శిక్షణ శిబిరం దోహద పడుతుందని అన్నారు. జూన్ 7వ తేదీ వరకు కొనసాగే ఈ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకొని ఆయా క్రీడల్లో మెలుకువలు నేర్చుకొని రాణించా లని సూచించారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు ను నిర్వాహకులకు సమర్పించి శిక్షణ శిబిరంలో పాల్గొనాలన్నారు. వివరాలకు 9014145580 కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాయకపు వీరాస్వామి, 3వ వార్డు సభ్యులు గుత్తి వెంకటయ్య, కొత్త రామకృష్ణ, నల్లగొండ పెంటయ్య, మల్లేష్, పూజారి సుదర్శన్, బళ్లారి తిరుపతయ్య, ప్రశాంత్, గాలేటి సంతోష్, ప్రభాకర్, శ్రీకాంత్, పృథ్వీరాజ్, సైదులు శిక్షకులు అబ్దుల్లా, ఉమ తదితరులు పాల్గొన్నారు.


వేసవి వాలీబాల్, కబడ్డీ శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్న దృశ్యం

# ప్రజల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి
### పంచాయతీరాజ్ దినోత్సవ గ్రామ సభల్లో సర్పంచులు కార్యదర్శులు

**నవాబుపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** గ్రామ ప్రజల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని గ్రామాల అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని పంచాయతీరాజ్ దినోత్సవ గ్రామసభలలో గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అన్నారు. భారత దేశ ప్రజాస్వామ్యానికి పునాది గ్రామాలేనని జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం మహాత్మా గాంధీ కలలను సాకారం చేస్తూ, 1992 లో జరిగిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1993 ఏప్రిల్ 24 నుంచి అమలులోకి వచ్చిందని నవాబుపేట పంచాయతీ కార్యదర్శి నరేష్ సర్పంచ్ గీతారాణి అన్నారు. ఈ చారిత్రక ఘట్టానికి గుర్తుగా ప్రతి ఏటా ఏప్రిల్ 24ను జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం మండల వ్యాప్తంగా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. నవాబుపేట గురుకుంట లోకిరేవు ధర్పల్లి రుద్రారం గ్రామ సభలో అధిక సంఖ్యలోగ్రామస్తులు పాల్గొని గ్రామసభలను విజయవంతంచేశారు. మూడంచెల పాలనావ్యవస్థ 73వరాజ్యాంగ సవరణద్వారా భారతదేశంలో మూడు స్థాయిలలో స్థానిక సంస్థలు ఏర్పాటయ్యాయి.
**గ్రామ పంచాయతీ:** గ్రామ స్థాయిలో ప్రాథమిక విభాగం, పంచాయతీ సమితి మధ్యస్థాయి విభాగం, జిల్లా పరిషత్ జిల్లా స్థాయిలోని అత్యున్నత విభాగం. సమ్మిళిత అభివృద్ధిమహిళా ప్రాతినిధ్యం. పంచాయతీరాజ్ వ్యవస్థలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారన్నారు. మహిళా రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో మహిళలకు కనీసం 50 సీట్లు కేటాయించడం ద్వారా గ్రామీణ నాయకత్వంలో మహిళల భాగస్వామ్యం పెరిగింది. ఎస్సీ /ఎస్టీ రిజర్వేషన్ జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీలకు సీట్ల రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సర్పంచ్‌లు, కార్యదర్శులు

# ఉపాధి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**దామరగిద్ద, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** ఉపాధి హామీ కూలీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దామరగిద్ద మండల తహసిల్దార్ తిరుపతయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా సంఘం జిల్లాప్రధానకార్యదర్శి ప్రశాంత్, సిపిఐ మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు పి. రామకృష్ణ మాట్లాడుతూ, వ్యవసాయ కార్మి కులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గంభీరంగా పరిగ ణించాలన్నారు. భూమి లేని కూలీలకు రైతు భరోసా అందించాలని కోరారు. 2006లో ప్రారంభమైన మహాత్మా గాంధీ జాతీయ ఉపా ధి హామీ పథకం కూలీలకు ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. అయితే, ఇటీవల కాలంలో ఈ పథకానికి కేటాయిస్తున్న నిధులు తగ్గించడం, పనిదినాలు కుదించడం, కూలిసరైన స్థాయిలో చెల్లించకపోవడం వంటి సమస్యలు తీవ్రమ య్యాయని విమర్శించారు. రోజువారీ కూలి తక్కువగా ఉండటం వల్ల జీవనోపాధి కష్టతరమైందన్నారు. పథకానికి పేర్లు మార్చడం కాకుండా, పాత పేరుతోనే సమర్థవంతంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేసి నాట్లు, కోతలు, కలుపు వంటి పనులకు వినియోగించాలని సూచించారు. డిమాండ్లు:ఎండ తీవ్రత దృష్ట్యా ఏప్రిల్, మే నెలల్లో కూలీలకు రూ.50 అదనపు కూలి చెల్లించాలి. పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, వైద్య సదుపాయాలు కల్పించాలి. పథకానికి తగిన నిధులు కేటాయించి 200 రోజుల పని దినాలు కల్పించాలి. కనీసం రోజుకు రూ.600 కూలి ఇవ్వాలి. కూలీలందరికీ జీవిత బీమా కల్పించాలి. నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలి. కూలీలకు ఆత్మీయ భరోసా కల్పించాలి. ఈకార్యక్రమంలో పి.వై.ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి పి. మధు, నాయకులు రాజు, బాలు, భీమేష్, తరుణ్, ఆంజనేయులు, బాల్‌రాజ్, మాణిక్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.


తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## చలివేంద్రాలను
# ప్రారంభించిన సర్పంచ్

**దామరగిద్ద, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామంలో వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రయాణికులు గ్రామ ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు గ్రామంలో చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ కావలి గోవిందు గ్రామంలోని పై బస్టాండ్ వద్ద ఒకటి, క్రింది బస్టాండ్ వద్ద మరొకటిగా రెండు చలివేంద్ర కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించడం ముఖ్యమని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ ఏర్పాటుపై సంతోషం వ్యక్తం చేస్తూ, సర్పంచ్. పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిష్టప్ప, ఏఈఓ గోపాల్, వార్డు సభ్యులు బలప్ప, నర్సప్ప, హన్మంత్, చెనప్ప, డింగుల్ అంజప్ప, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రావూస్ జూనియర్
# కళాశాలకు రాష్ట్రస్థాయి అవార్డు



అవార్డు అందుకుంటున్న రావూస్ కళాశాల ప్రిన్సిపల్ రామ్ కుమార్

**వనపర్తి రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రవీంద్రభారతిలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్‌సర్వీస్ వారిఆధ్వర్యంలో శుక్రవారం జరిగినటువంటి కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఉత్తమ విద్యాసంస్థగా రావూస్ కళాశాలకు అవార్డు ప్రధానోత్సవం ఇవ్వడం జరిగింది. ఈఅవార్డు పొందిన సందర్భంగా కళాశాల యాజమాన్య సభ్యులను రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామ్ కుమార్, యాజమాన్య సభ్యులు ఏ. శ్రీనివాస్, కే. శ్రీనివాస్, అమరేందర్ ,రమేష్ పాల్గొన్నారు.

# పారదర్శకంగా సేవలు అందించాలి
### నూతన తహసిల్దార్‌ను కలిసిన బిజెపి నాయకులు


తహసిల్దార్‌ను కలిసిన బిజెపి నాయకులు

**నవాబుపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** ప్రజలకు నిస్వార్థంగా పేదలకు అండగా పారదర్శకంగా సేవలు అందించి ప్రజల తరఫున పక్షపాతిగా పని చేయాలని మండల బిజెపి నాయకులు అన్నారు. గురువారం నూతనంగా నవాబుపేట తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన సురేష్ కు శుక్రవారం మండల బిజెపి నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిస్వార్థంగా నిష్పక్షపాతంగా ప్రజలకు సేవలందించాలని మర్యాదపూర్వకంగా నూతన తహసిల్దార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలబిజెపిఅధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రధానకార్యదర్శిగణేష్‌చారి, బిజెపినాయకులు నరేష్ ,శీను ఉన్నారు.

# జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

**దామరగిద్ద, ఏప్రిల్24 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం సర్పంచ్ అద్దన్ కనికి రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రజాపాలనకు పునాది అని, ప్రజల భాగస్వామ్యంతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తి సత్యనారాయణ, వార్డు సభ్యులు ఏర్పుల బాబు, రాజు, కుర్మప్ప, నాయకులు ఖాజామియా, ఆనంద్, వెంకట్రాంరెడ్డి, జీ.కే. వెంకటప్ప, రఘు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

**మదనాపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** మండలంలోని కొన్నూరు గ్రామంలో చెందిన గుప్తా సవరమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు శరత్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి సవరమ్మకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ చారి, రంగనాథ రెడ్డి, చిన్న వెంకటస్వామి, పుట్ట కురుమన్న, రహ్మాన్, నాగన్న గౌడ్, రాజు, గోపాల్, రఫీక్, వాసు, తదితరులు ఉన్నారు.

## గ్రామ సభలో ప్రజా సమస్యలపై చర్చ

**ధన్వాడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ధన్వాడలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో పలు ప్రజా సమస్యలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. గ్రామానికి చెందిన కురువ నవీన్, గుర్రం రాజు, కురుమూర్తి తదితరులు గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సభలో ముఖ్యంగా 6వ వార్డులో ఉన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కురుమూర్తి కోరారు. అలాగే గ్రామంలోని ప్రధాన వీధుల్లో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం మూత్రశాలలు నిర్మించాల్సిన అవసరాన్ని కూడా ప్రస్తావించారు. అదనంగా గ్రామంలో పనిచేయని హైమాస్ట్ లైట్లను పునరుద్ధరించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై స్పందించిన గ్రామ సర్పంచ్, అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామసభలో ప్రజలు, గ్రామపెద్దలు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్య

**డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ పోస్టర్ విడుదల**

**నారాయణపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** పేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. మెర్సీ వసంత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయడానికి పటిష్ట చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నారాయణపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొందాలని సూచించారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, క్రీడా సౌకర్యాలు, డిజిటల్ లైబ్రరీ వంటి ఆధునిక వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జీ. రంగారెడ్డి, కృష్ణారెడ్డి, డా. సిహెచ్. శంకర్, జీ. శ్రీనివాస్, నిర్మల దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు అండగా బిజెపి మద్దతు

**అచ్చంపేట, ఏప్రిల్,24 ప్రభాతవార్త:** ఆర్టీసీ కార్మికులు తమ హక్కుల కోసం నిరవధికంగా మూడవ రోజు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందేనని మాజీ ఎమ్మెల్యే బిజెపి నేత గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం ఆర్టీసీ ఆవరణంలో నిరవధిక సమ్మెలో భాగంగా ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు రాత్రింబవళ్లు ప్రజల కోసం కష్టపడుతుంటే, ప్రభుత్వం వారిని రోడ్డు మీదకు తీసుకురావడం దుర్మార్గం అని ప్రభుత్వంపై మండిపడ్డారు. 32 డిమాండ్లలో 29కి సానుకూలం అని చెబుతూనే, అసలైన డిమాండ్లను పక్కన పెట్టడం ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనం" అని దుయ్యబట్టారు. ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో పూర్తిగా విలీనం చేసి, సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వేతన సవరణ పిఆర్సి 2021 వేతన సవరణ బకాయిలను 30 ఫిట్‌మెంట్‌తో వెంటనే చెల్లించాలని 2025 పిఆర్సి ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండికారి బాలాజీ, మంగ్య నాయక్, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామానికి గ్రామపంచాయతి పునాది

**గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న సర్పంచ్ ఈశ్వర్ సింగ్**

**చిన్నచింతకుంట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీ పునాది లాంటిదని వడ్డేమాన్ గ్రామ సర్పంచ్ ఈశ్వర్ సింగ్ తెలిపారు. శుక్రవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. మహిళా చైతన్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమన్నారు. పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ,దేశం అన్ని రంగాలలో ముందుంటుందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. గ్రామంలో వీధిలైట్లను ఆన్, ఆఫ్ చేసే బాధ్యతను మహిళలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని , స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఇంట మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఆయన కోరారు. పారిశుధ్యం లోపం లేకుండా ఎప్పటికప్పుడు చెత్తను చెత్త బండిలో వెయ్యాలని ఎక్కడపడితే అక్కడ చెత్తను వెయ్యకూడదన్నారు. అనంతరం గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయా గ్రామాల సర్పంచులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జహంగీర్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

**నారాయణపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** నారాయణపేట ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, సమ్మె మూడో రోజు నారాయణపేట ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు భారీగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీపీఎం పార్టీ, సీఐటీయూ, భూనిర్వాసితుల సంఘం నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జి. వెంకట్రామిరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బండమీది బలరాం, భూనిర్వాసితుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మరాజ్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మికుల సమస్యలను పరిష్కరించడం వంటి హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాకు ముందు నర్సంపేటలో మరణించిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్‌కు నివాళులర్పించి, పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కార్మికులు మౌన ప్రదర్శన నిర్వహించారు. ఆర్టీసీ కార్మికుల పోరాటానికి సీపీఎం, సీఐటీయూ యూనియన్లు పూర్తి మద్దతుగా ఉంటాయని నాయకులు స్పష్టం చేశారు. కార్మికులు ఎవరూ నిరుత్సాహానికి గురికాకుండా ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యల వంటి నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. ప్రభుత్వం చర్చలకు ముందుకు వచ్చి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆర్టీసీ కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోటూరులో ఇసుక రీచ్ కేంద్రం ప్రారంభం

**- ప్రజలకు స్థానికంగానే ఆన్‌లైన్ సేవలు**

**ధన్వాడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధన్వాడ మండలంలోని గోటూరు గ్రామంలో కొత్తగా ఇసుక రీచులు (ఆన్‌లైన్ సేవా కేంద్రం) ప్రారంభించినట్లు తహసిల్దార్ సింధుజ తెలిపారు. ఈకేంద్రం ప్రారంభంతో మండల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటివరకు ఈసేవల కోసం ఉట్కూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి రిచ్ కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని, దూరప్రయాణం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు గోటూరులోనే ఈ సదుపాయం అందుబాటులో ఉండటంతో స్థానిక ప్రజలకు సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని చెప్పారు. ఈ ఇసుక రీచులు మండల ప్రజలు సులభంగా పొందవచ్చని తహసిల్దార్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాల పరిశీలన

**అన్ని పిపిసిలు ప్రారంభం... ధాన్యం కొనుగోలు వేగవంతం**

**ధన్వాడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధన్వాడ మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ సింధుజ పరిశీలించారు. మండలంలోని అన్ని వరి కొనుగోలు కేంద్రాలు ( పిపిసిలు) ప్రారంభించబడినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు సుమారు 3,50,00 గన్నీ బ్యాగులు చేరుకున్నాయని వెల్లడించారు. ఇప్పటివరకు 672.40 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఈప్రక్రియలో 16మంది రైతులు పాల్గొన్నట్లు తెలిపారు. సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు రెండు లారీలను వినియోగించి ఇప్పటికే పంపించినట్లు వెల్లడించారు. ఈవివరాలను ఉన్నతాధికారులకు నివేదికగా సమర్పించినట్లు తహసిల్దార్ సింధుజ తెలిపారు.

## జనగణన దేశాభివృద్ధిలో భాగమే

**భూత్పూర్‌లో జిల్లా జనగణన టెక్నికల్ ఇంచార్జీ శివరామకృష్ణ**



జనగణన శిక్షణకు హాజరైన ఎన్యుమరేటర్లు, ఫీల్డ్ ట్రైనర్లు, ఉపాధ్యాయులు

**భూత్పూర్, ఏప్రిల్24, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఎంతోప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జనగణనను ఎన్యుమరేటర్లు సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా జనగణన టెక్నికల్ ఇంచార్జీ శివరామకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం భూత్పూర్ పట్టన కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో రెండోవిడతగా జరుగుతోన్న ఎన్యుమరేటర్ల శిక్షణా తరగతులను శివరామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతోన్న జనగణన కార్యక్రమాన్ని విజయవం తం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయని, శిక్షణా కార్యక్రమాల కోసం మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో మండలాలకు ఆరుగురు ఫీల్డ్ ట్రైనర్లుగా ఎన్యుమరేటర్లకు శిక్షణనిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా దేశంలోని ప్రజలు ఎవరైన జనగణనలలలో స్వయంగా నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్ అందు బాటులో ఉంచిందన్నారు. శిక్షణ పొందుతున్న ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని పారదర్శకమైన వివరాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్లు మహేష్, నితిన్‌కుమార్‌రెడ్డి, ఏఎస్ఓ జ్యోతి, గుముడాల చక్రవర్తిగౌడ్ ఇతర ఉపాధ్యాయులు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి

**మూడు నెలల శిక్షణ**

**కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న అదనపు కలెక్టర్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్‌స్ట్రక్షన్ (ఎన్ఎసి )ద్వారా నిర్వహించిన నైపుణ్య అభివృద్ధి శిక్షణ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, మైనారిటీ, వెనుకబడిన తరగతుల యువతకు ప్రభుత్వం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్‌స్ట్రక్షన్ ద్వారా మూడు నెలల పాటు ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందిస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతి యువకులు గృహ నిర్మాణం, ఎలక్ట్రికల్ వైరింగ్, ప్లంబింగ్, వెల్డింగ్, టైలరింగ్, భూమి సర్వే, లాంటి వివిధ ట్రేడ్లలో ఉచిత నైపుణ్య శిక్షణను పొంది స్వయం ఉపాధి అవకాశాలనే కాకుండా, వివిధ కంపెనీలలో మంచి ఉపాధి అవకాశాలను కూడా పొందవచ్చని అన్నారు. ఈ నైపుణ్య అభివృద్ధి శిక్షణ ప్రవేశాల కొరకు ప్రతి సంవత్సరం, జిల్లా యస్‌సి, యస్‌టి, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల వారు పత్రికల ద్వారా నోటిఫికేషన్ విడుదల చేస్తారని, దానికి అనుగుణంగా అర్హులైన నిరుద్యోగ యువతి యువకులు ఉచిత నైపుణ్య శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్‌స్ట్రక్షన్ సహాయ సంచాలకులు శివ శంకర్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం 2025,26 లో జిల్లాలో 800 మంది నిరుద్యోగ యువతి యువకులకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందించామని, వారిలో 200 మంది ప్లేస్మెంట్ ద్వారా వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించామని ఆయన అన్నారు. 1835 సంవత్సరాల లోపు వయస్సు గలవారై, కనీసం 5వ తరగతి నుండి డిగ్రీ చదివిన వారు ఎవరైనా నిరుద్యోగ యువతి, యువకులు అర్హులని అన్నారు. జిల్లాలో బోయేపల్లి గేటు వద్ద ఉన్న నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్‌స్ట్రక్షన్ యూత్ శిక్షణకేంద్రంలో అన్నిరకాల సౌకర్యాలు ఉన్నాయని, అత్యాధునిక ల్యాబ్‌లు, పరికరాలు ఉన్నాయని అన్నారు. ఉపాధి నైపుణ్య శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లలను అందించారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ తెగల అభివృద్ధి శాఖ అధికారి ఛత్రు నాయక్, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి సునీత, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఖయ్యూం పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు చేసుకోవద్దు... పోరాడి సాధించుకుందాం

**ఆర్‌టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను**

**ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి: మానవ**

**హక్కుల కార్యకర్త మద్దిలేటి**

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల మట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం మొండివైఖరి వీడి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి అన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేని పరిస్థితిలో తీవ్ర ఆవేదనకు గురవుతున్న కార్మికులు తెలంగాణ రాష్ట్రం వస్తే తమ సమస్యలు పరిష్కరించడంతోపాటు ఆర్‌టీసీని ప్రభుత్వ పరం చేస్తారని ఆశించి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన కార్మికులకు తీవ్ర నిరాశే ఎదురైందని కార్మికుల సమస్యలు గత ప్రభుత్వాలు పట్టించుకో కుండా కనీసం ఈ ప్రభుత్వమైన కార్మికుల పట్ల మొండివైఖరి వీడి న్యాయమైన డిమాండ్లపై కార్మిక సంఘ ప్రతినిధులతో చర్చలు జరిపి పరిష్కరించాల నీ తెలిపారు. వేతనాలు పెంచడంతోపాటు, పనిభారాన్ని తగ్గించడం, ఆర్ టీసీని ప్రభుత్వ పరం చేయాలనే డిమాండ్‌లతో పాటు వారు ప్రభుత్వం ముందు పెట్టిన 29డిమాండ్‌లను పరిష్కరించి న్యాయంచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రతిరోజు లక్షలాది మంది ప్రజలను గమ్యస్థానాలకు చేరుస్తూ కనీస విశ్రాంతి లేకుండా ప్రజలను క్షేమంగా ఇంటికి చేరుస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలు నిశితంగా పరిశీలించి ఆర్టీసీ కార్మికులకు అండగా నిలబడుతూ వారు చేస్తున్న సమ్మెకు మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని ఉమ్మడి వరంగల్ లోనీ నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతి తీవ్ర ఆవేదనను కలిగించిందని కార్మికులు ఎవరు కూడా ఆత్మహత్యలకు పాల్పడొద్దని, పోరాడి సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అధికారికంగా వాసవీమాత జయంతి ఆర్యవైశ్యులకు గర్వకారణం

**సీఎం, మంత్రి, చైర్మన్ లకు క్షీరాభిషేకం**

**తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ**

**రాష్ట్ర కార్యదర్శి కొత్త శ్రీనివాస్ గుప్తా**



మాట్లాడుతున్న కార్యదర్శి కొత్త శ్రీనివాస్ గుప్తా

**మక్తల్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు జారీ చేయడం ఆర్యవైశ్యులందరికి గర్వకారణం అని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి, శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం మక్తల్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా అన్నారు. వాసవి జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర పశుసంవర్ధక క్రీడలశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి తో పాటు రాష్ట్ర మంత్రివర్గానికి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత కు ఆర్యవైశ్యుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, అలాగే గాంధీ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి వాకిటి శ్రీహరికి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత చిత్రపటాలకుకు ఆర్యవైశ్య నాయకులు పాలభిషేకం చేశారు. శుక్రవారం నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తూ అమ్మవారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులంతా రాష్ట్ర ముఖ్యమంత్రి కి రుణపడి ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈనెల 26న వాసవి మాత జయంతి సందర్భంగా మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి పుష్కరిణి (కోనేరు) నుండి 108 కళశాలతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు శోభాయాత్ర, అభిషేకం, సామూహిక కుంకుమార్చన, అమ్మవారికి ఒడి బియ్యం, అన్నదానం మిగిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో ఆర్యవైశ్యులు ,హిందూ బంధువులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వాసవి జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నాం. ముఖ్యమంత్రి, మంత్రులకు కట్ట సురేష్ కుమార్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం పెద్దలు మనసాని వెంకటేష్ గుప్తా, బిలకంటి జగదీష్ ,దొంత నరహరి, మనసాని నాగరాజు, కల్వ శ్రీనివాస్, ఉదయ్, బిలకంటి నరసయ్య ,వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి హరికృష్ణ ,వనిత క్లబ్ అధ్యక్షురాలు కల్వాల ప్రసన్న , మహిళ సంఘము మజీ అధ్యక్షులు మనసాని సరళ దేవి, పాలుట్ల సుష్మ, చల్ల రూప, తదితరులు పాల్గొన్నారు.

# కోటకొండ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, డైరెక్టర్ శరణప్ప**

**నారాయణపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, డైరెక్టర్ శరణప్ప ప్రారంభించారు. ఐకెపి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఒక వరి కొనుగోలు కేంద్రం, అలాగే అభిరామి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వ ర్యంలో మరొక కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ తమ వరి పంటను ప్రభుత్వ కొనుగో లు కేంద్రాలకే తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం రైతుల కు లాభదాయక మద్దతు ధర అందిస్తోందని, అందువల్ల మధ్యవ ర్తులను ఆశ్రయించకుండా నేరుగా కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా తాగునీరు, సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోటకొండ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్, మాజీ సర్పంచ్ జయలక్ష్మి, తిరుమలాపురం సర్పంచ్ లక్ష్మయ్య, ఉపస ర్పంచ్ రాజు, ఊటకుంట తండా సర్పంచ్ వెంకట నాయక్, బండగుండ సర్పంచ్ రాంచందర్, అభంగాపురం సర్పంచ్ రవి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కేంద్రాలు ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, డైరెక్టర్ శరణప్ప

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ ఉచిత స్వచ్ఛంద సహాయ కేంద్రం

**వడ్డేపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలనందు 2026,2027 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్తు) ద్వారా డిగ్రీ ప్రవేశాలు పొందే విద్యార్థుల సౌకర్యార్థం ఉచిత స్వచ్ఛంద సహాయ కేంద్రాన్నిఏర్పాటు చేసినట్లు డా. కె. రామ ఓబులేష్ మీడియాతో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీలో చేరడానికి ప్రైవేట్ నెట్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. ఏవైనా సందేహాలు ఉన్న విద్యార్థుల కోసం ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు దోస్త్ సహాయ కేంద్రం కళాశాలలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. మొదటి విడత రిజిస్ట్రేషన్ ఈ నెల 30వ తేదీ వరకు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

**బిజినేపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** మండల కేంద్రం నుండి వనపర్తి రహదారిలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. పాన్‌గల్ మండలకేంద్రం చెందిన యుగంధర్ అతని భార్య రేణుకాబాయి, తల్లి దేవి బాయ్ తెలకపల్లిలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా కారుకు ఎదురుగా వస్తున్న పందులగుంపు అడ్డురావడంతో ఈప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో దేవీ భాయ్ మృతి చెందగా, యుగంధర్, రేణుక బాయిలు తీవ్రగాయాలపాలై హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్నట్లు వివరించారు. మృతురాలి చిన్న కొడుకు రాంచందర్ జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై కె.శ్రీనివాస్ తెలిపారు.

## జనగణన శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ వినోద్

**ఖిల్లాఘనపురం ఏప్రిల్ 24, ప్రభాతవార్త;** మండల కేంద్రంలోని స్థానిక బాలికల హై స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న జనగణన శిక్షణ కేంద్రాన్ని వనపర్తి అదనపు కలెక్టర్ వినోద్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్యుమరే టర్లు, సూపర్‌వైజర్‌లు జనగణన శిక్షణపై శ్రద్ధ వహించాలని 2027 సంవత్సరంలో చేపట్టే జనగణను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సాదా బైనాముల పరిస్థితిని ఎమ్మార్వో సుగుణను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు వచ్చినవెంబడే ఆన్లైన్ చేయాలని సూచించారు. మండలానికి కొత్తగావచ్చిన అదనపు కలెక్టర్‌ను రెవెన్యూ సిబ్బందిశాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీతాసిల్దార్ లక్ష్మీకాంత్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి : బిఎస్‌పి జిల్లా కార్యదర్శి

**మక్తల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని బిఎస్పి జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్ శుక్రవారం డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల 32 న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. ప్రజాపాలన అంటూనే కార్మికులు ప్రాణాలు తీసుకునే వరకు వచ్చిందని మండిపడ్డారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు కార్మిక యూనియన్లను ఏర్పాటు చేసుకునే వెసులుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కబడ్డీ పోటీలో గుడేబల్లూర్ విజయం

**ఎంపీ డీకే అరుణ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్‌చంద్రరావు**

**చేతుల మీదుగా బహుమతుల ప్రదానం**

**కృష్ణ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** పాలమూర్‌లో జరిగిన ప్రధాన మంత్రి సంసద్‌ఖేల్ బహుమతుల ప్రధానోత్సవంలో జిల్లా బాలుర జట్టు కబడ్డీ విభాగంలో గుడేబల్లూర్‌కు చెందిన కొంకల్ సాయిప్రసాద్, వాకిటితరుణ యువకులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఈసందర్భంగా రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్ల, ఎంపి డీకే అరుణమ్మ చేతులమీదుగా కప్, 50వేల ప్రోత్సాహక బహుమతిని తీసుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సౌమ్య, మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప, మాజీ అధ్యక్షులు జెగ్గిలి ఉసెనప్ప, జి.శ్రీనివాస్‌లు, ప్రధాన కార్యదర్శి డి. రాఘవేంద్ర, గ్రామ క్రీడాకారులు పాల్గొన్నారు.

## నర్వ ప్రతిభ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




గ్రాడ్యుయేషన్ వేడుకల్లో చిన్నారులు

**నర్వ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా నర్వ మండలం కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాడ్యుయేషన్‌గౌన్లు ధరించిన చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్‌లను అందజేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు పాఠశాలను ముందుకు తీసుకెళ్లడానికి తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఎంతో అవసరం అన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయ తలపెట్టిన బిజెపి ప్రభుత్వ వైఖరిని ఖండించండి

**రాష్ట్ర కుల నిర్మూలన పోరాట సమితి అధ్యక్షులు డి.చంద్రశేఖర్**



మాట్లాడుతున్న అధ్యక్షులు డి.చంద్రశేఖర్

మక్తల్ టౌన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : మక్తల్ పట్టణంలో జరిగిన కుల నిర్మూలనా పోరాట సమితి జరిగిన కార్యవర్గ సమావేశంలో డిలిమిటేషన్ బిల్లుపై అవగాహన చర్చ జరిగింది. ఈ సందర్భంగా కేవన్ పీఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు బండారి నరసప్ప 131 రాజ్యాంగ సవరణ బిల్లు కు సంబంధించిన అంశాలను, డీలిమిటేషన్ బిల్లులో ఉన్న అంశాలను, మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన అంశాలను వివరించారు. మహిళా బిల్లును అడ్డుపెట్టుకొని దక్షిణాది రాష్ట్రాలకు బిజెపి పార్టీ చేయదలచుకున్న నష్టాల గురించి విశదీకరించారు. పార్లమెంటులో బిల్లును ఓడించడం ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా ప్రతిపక్షాలు వ్యవహరించాయని, మహిళా బిల్లు ఇప్పటికే పార్లమెంట్లో ఆమోదం పొంది ఉన్నప్పటికీ బీజేపీ కావాలని కుట్రపూరితంగా డిలిమిటేషన్ బిల్లును తెచ్చి మహిళలకు అన్యాయం చేసిందని వారు ఆరోపించారు. మహిళల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్న ఇప్పుడున్న ఎంపీ సీట్లు ఆధారంగా మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. బి.కృష్ణ మాట్లాడుతూ మహిళలకు రాజకీయాల్లో 33% రిజర్వేషన్ అమలు చేయాలని అందులో కూడా తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రిజర్వేషన్స్ విధానాన్ని పొందుపరిచి అమలుపరచాలని వారు డిమాండ్ చేశారు. 131 వ రాజ్యాంగ సవరణ బిల్లు సందర్భంగా ప్రతిపక్షాలన్నీ ఏకమై బిల్లును ఓడించడం ద్వారా భారత రాజ్యాంగ స్ఫూర్తి కాపాడబడిందని వారు వివరించారు. మను ధర్మ విధానాలకు ప్రాధాన్యతనిస్తున్న బీజేపీ పార్టీ మహిళల మేలుకొరకు పాటుపడుతున్నామని పలకడం హాస్యాస్పదమైన విషయమని వారు ఆరోపించారు. జిల్లా అధ్యక్షులు డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ అనేక విషయాలలో కుట్రపూరితమైన పద్ధతులను అవలంబించడం జరుగుతున్నదని, అది రైతు చట్టాల ద్వారా, లేబర్ కోడ్, తదితర చట్టాల ద్వారా తేలిపోయిందని పేర్కొన్నారు. నాలుగు రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతిపక్షాలను అప్రతిష్ట పాలు చేయడానికి కుట్రపూరితమైన పద్ధతిలో మహిళా రిజర్వేషన్ విధానాన్ని మాట్లాడడం జరుగుతున్నదని వారు వివరించారు. డిమిటేషన్ బిల్లు వీగిపోవడం ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగిందని ఇందుకుగాను ప్రతిపక్షాలు చేసిన కృషి ఫలించిందని వారు వివరించారు. ఆ తరువాత పత్రికా ప్రకటన కార్యక్రమంలో కేవన్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు డి. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బి.కృష్ణ, కోశాధికారి కమ్మరి నారాయణ, కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, బండారి నరసప్ప, నర్సింగప్ప, కొలిమి రాములు, కె.విజయ్ కుమార్, మారెప్ప, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## రహదారి కోసం మంత్రి వాకిటి శ్రీహరి సొంత స్థలం వితరణ

### క్షీరాభిషేకం చేసిన 16వ వార్డ్ కౌన్సిలర్, వార్డు సభ్యులు



మంత్రి వాకిటి శ్రీహరి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వార్డు సభ్యులు

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీలోని 16 వ వార్డు లో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కాలేజ్ వెనకాల రహదారి కోసం దాదాపు 100 గజాలకు పైగా తనసొంత స్థలాన్ని మంత్రి డా. వాకిటి శ్రీహరి వితరణ చేశారని, ఈ సందర్భంగా మంత్రి చిత్రపటానికి శుక్రవారం వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని,16 వార్డు ప్రజలు పెద్ద ఎత్తున క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని మాట్లాడుతూ 16 వార్డులో కాలేజీ వెనక రహదారి ఉండడంతో విస్తరణ కోసం తన సొంత స్థలమైన దాదాపు 100 గజాలు మార్కెట్ విలువ 15 లక్షల నుంచి 20 లక్షల వరకు ఉండే స్థలాన్ని మంత్రి వాకిటి శ్రీహరి వితరణ చేశారని తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయం నుంచి ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కాలేజ్ వెనకాల రహదారి మీదుగా లిటిల్ యాంజిల్ స్కూల్స్ ముందు నుంచి కర్ని రోడ్డు వరకు500 మీటర్ల రహదారి సుమారు 50 లక్షల మున్సిపాలిటీ నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించామని అన్నారు. ఈ సందర్భంగా పెద్ద మనసుతో సొంత స్థలం రహదారి కోసం వితరణ చేసిన మంత్రి వాకిటి శ్రీహరికి 16వార్డు ప్రజల తరఫున మక్తల్ మున్సిపాలిటీ తరఫున ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నాగ శివ, కాంట్రాక్టర్ నాగిరెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ సలాం, 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కె రామ్‌నారాయణ, టి.గోపాల్,సయ్యద్ సలీం, రంజాన్ రాజా, వాలిద్దీన్, రాజశేఖర్,గుంతలిబాలరాజ్,మహిబలి, కే.జగదీష్, మానసాని కిరణ్,వల్లంపల్లిమధు,ఆనంపల్లి రమేష్,అమ్రేష్, కడేచూర్‌రాజేష్, దామరగిద్ద రాము, సంతోష్,అత్తర్, రాములు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శంఖారావం పూరిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

జరిగేలా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.42శాతం బీసీ రిజర్వేషన్లు" ప్రధాన నినాదంగా ప్రకటిస్తూ, సామాజిక న్యాయం సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రొ॥ కోదండరాం, మహబూబ్‌నగర్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, పాశం యాదగిరి, జాన్ వెస్లీ, శారదాగౌడ్, కిల్లెగోపాల్, రఫీ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## పోలీసుల చాకచక్యం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.శుక్రవారం ఉదయం జడ్చర్ల బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా బ్యాగ్‌తో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా, వారు నేరాన్ని ఒప్పుకొన్నారు. అరెస్ట్ చేసిన నిందితులను తదుపరి విచారణ నిమిత్తం జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. ఈ కేసులో నిందితులు, కిరణ్‌పాటిల్ అలియాస్ బాక్సర్, తండ్రి బాబుశెట్టి, కర్ణాటకవాసి, మహమ్మద్ షేక్, తండ్రి మహమ్మద్ గౌస్, మహమ్మద్ సోహైల్, తండ్రి మహమ్మద్ అసాద్ ఖాన్, హైదరాబాద్‌వాసులుగా గుర్తించారు.మరో నిందితుడు మహమ్మద్ సోహైల్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని తెలిపారు.నిందితుల నుంచి బంగారు చైన్ 3 గ్రాములు, బంగారు బ్యాంగిల్ 10 గ్రాములు, బంగారు ఉంగరాలు మొత్తం సుమారు 22 గ్రాములు, మాంగల్యము 3 గ్రాములు, వెండి కాళ్లగజ్జెలు 64 గ్రాములు, వెండి మొలతాడు 14 గ్రాములు, లక్ష్మీదేవి వెండి విగ్రహం 84 గ్రాములు,మొత్తంవిలువ సుమారు రూ.1,40,000. అదనంగానిందితుల వద్ద నుండి మల్టీపర్పస్ టూల్ కిట్, పిక్యాక్స్, చిసెల్స్, కట్టింగ్ ప్లయర్, స్క్రూడ్రైవర్, కత్తులు, రెండు మొబైల్ ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసు ఛేదనలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు నాగార్జున గౌడ్, కృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్లు చంద్ర మోహన్, విజయ్ కుమార్, రమేష్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, హెచ్‌సీ పవన్ గౌడ్, పీసీ మహేందర్, పీసీ వెంకట్ రాములు,పీసీశ్రీను,సీసీఎస్ పీసీఅక్రం,ఏఆర్‌పీసీ రవీందర్ తదితరుల ను ఎస్పీ డి. జానకి అభినందించారు.ప్రజలు తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ సూచించారు.

## ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతావా..

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వాయర్ నిర్మాణం చేయొచ్చని కేసీఆర్‌ని ఒప్పించినం అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అడ్వకేట్ ఆయన న్యాయవాద తెలివి అక్రమ కేసులు, సెక్షన్లు, ఎఫ్ఐఆర్ ఎలా ఫైల్ చేయాలో చెప్తున్నాడు అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలం మార్చమని అడిగితే కేసులు పెట్టి జైల్లోవేశాడు. పదేళ్ల నుండి ఉన్న కేసులు బయటకు తీసి జైలుకు పంపాడన్నారు. రేపు వెంట ఉండే కాంగ్రెస్ నాయకులకు ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. కురుమూర్తి స్వామిసాక్షిగా చెప్తున్న నల్లమట్టిలో అవినీతి చేయలేదు రిజర్వాయర్లు కట్టాలంటే కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి అవసరం ఉంటుంది. చెరువల్లో మట్టి తీసి రిజర్వాయర్ నిర్మించాం చెరువులో నీటి నిల్వ పెంచామని అన్నారు. మిషన్ కాకతీయలో చెరువులో మట్టి తీసే కాంట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చినం కురుమూర్తి స్వామి దగ్గరికి వెళ్దాంప్రమాణం చేద్దాం నల్లమట్టి అమ్ముకోలేదని నేను ప్రమాణం చేస్తాను అని అన్నారు. వంద రోజులు ఆరు గ్యారెంటీలో అమలు చేస్తా అని నువ్వు కురుమూర్తి స్వామి దగ్గర బాండు పేపర్ రాసి సంతకంపెట్టినవ్ ఇద్దరం పోదాం దేవుడు ఎవరిని శిక్షిస్తాడో చూద్దామని అన్నారు. కర్వెన ప్రాజెక్ట్ పెండింగ్ పనులు ఎందుకు చేయడం లేదు ఎర్ర మట్టి నల్ల మట్టి లేకుండా రిజర్వాయర్ నిర్మాణం సాధ్యం కాదని సొంత తెలివితేటలతో చేయగలిగితే చేయండి ఎట్లా చేస్తావో చూస్తా ఒకవేళ చేస్తే అభినందిస్తామన్నారు.మా నాన్నచనిపోతే 2004లో రాజకీయాల్లోకి వచ్చాను.జిల్లాలో అత్యధిక మెజార్టీతో జడ్పిటిసిగా గెలిచానుఓడిపోయిన కలిసినప్పుడు మంచిగా పలకరిం చుకుంటాం.దేవరకద్ర నియోజకవర్గంలో కార్యకర్తలపై ఎక్కువ అక్రమ కేసులు పెట్టారు ఉమ్మడి జిల్లాలోనే దేవరకద్ర రికార్డులోకి ఎక్కిందన్నారు. డిసెంబర్ 9 వరకు టైం ఇస్తున్నాను పద్ధతి మార్చుకోవాలి నిజాయితీగా రాజకీయాల్లోకి వచ్చినం కాంట్రాక్టర్‌గా వచ్చాను ఎమ్మెల్యేగా అయ్యాను. నువ్వు అడ్వకేట్ గా వచ్చి ఎమ్మెల్యే అయిన తర్వాత కాంట్రాక్టర్ అయ్యావు.నియోజకవర్గంలో ఇసుక దందా జోరుగాజరుగుతుంది. ప్రతి బండికి ఓరేటుకట్టి వసూలు చేస్తున్నారని అన్నారు.ఆస్తుల వివరాలు అఫిడవిట్ లోవి కాకుండా ఎక్కువ ఉంటే చెప్పు ప్రజలకు ఇచ్చేస్తా అడ్వకేట్ వృత్తి చేస్తే కొల్లూరు లో 100 కోట్లు పెట్టి కొన్నావా! ఇంటిగ్రేటెడ్ స్కూలు అందరికి వచ్చినట్టే దేవరకద్రకు వచ్చింది స్థలం మార్చమని అడుగుతే పరిశీలిస్తా అని చెప్పకుండా మొండిగా అక్కడే కడతా అని అంటున్నావు. దేవరకద్రలో ఎక్కడికి వెళ్లినా కేసిఆర్,నా ఆనవాలు ఉంటాయి మేము తెచ్చిన పనులకు బోర్డులు పెట్టడం అలవాటయింది కూకట్‌పల్లిలో ఏం చేస్తున్నావో తెలుసు భాష మార్చుకోకపోతే వీడియోలు, ఫోటోలు బయటకు వస్తాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, జెట్టి నరసింహారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోబ్బలీ ఆంజనేయులు, కురవ రాందాస్, చర్మారెడ్డి బాల్ రాజ్, కొండా రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి డి.ఇందిర శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లాలోని టచ్ హోమ్ ను సందర్శించి అక్కడి సదుపాయాలను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. టచ్ హోమ్ లో బాల్య వివాహాల నివారణ, పోక్సో వంటి చట్టాలపై అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, పోక్సో చట్టం ద్వారా పిల్లలకు లభించే చట్టపరమైన రక్షణలు గురించి వివరించారు. లీగల్ సర్వీసెస్ యాక్ట్, వాటి ప్రయోజనాలు గురించి వివరించారు. కార్యక్రమంలో టచ్ హోం నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పియూలో సకోర అభియాన్

**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు యూనివర్సిటీలో స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ (ఎస్ఎఫ్‌డి) ఆధ్వర్యంలో సకోర అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎండాకాలంలో పక్షులు, చిన్న జంతువులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వాటికి సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ॥ జి.ఎన్. శ్రీనివాస్ పక్షులకు నీటి తొట్లు, ఆహార ధాన్యాలు ఏర్పాటు చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ॥ పి.రమేష్ బాబు, అకాడమిక్ సెల్ డైరెక్టర్ డా.చంద్ర కిరణ్, ఎగ్జామినేషన్ కంట్రోలర్ డా. ప్రవీణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆధునిక కాలంలో మానవ చర్యల వల్ల అనేక జీవజాతులు అంతరించిపోతున్నాయని, ప్రకృతిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొ॥ పి.రమేష్ బాబు, అకాడమిక్ సెల్ డైరెక్టర్ డా. చంద్రకిరణ్ మాట్లాడుతూ యూనివర్సిటీ విస్తీర్ణం 163 ఎకరాలు కాగా, అందులో 100 ఎకరాలకు పైగా అడవి ప్రాంతంఉందనితెలిపారు. ఈపరిసరాల్లో 35-40 పక్షిజాతులు, 6-10జంతు జాతులు నివసిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ జీవ వైవిధ్యాన్ని కాపాడడం ఎంతో ముఖ్యమని వివరించారు. ఎగ్జామినేషన్ కంట్రోలర్ డా. ప్రవీణ మాట్లాడుతూ ఈ జీవరాశులను కాపాడుకోవడం మన అందరి బాధ్యతఅన్నారు.అలాగే యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు రవితేజ,రవి కిషోర్ మాట్లాడుతూ సకోర అభియాన్ కార్యక్రమంలో భాగంగా



పక్షులకు నీటితొట్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

క్యాంపస్‌లోని చెట్ల వద్ద నీటి పాత్రలను ఏర్పాటు చేసి, ప్రతిరోజూ వాటిలో నీరు నింపే బాధ్యతలను విద్యార్థులు స్వీకరించారని తెలిపారు. యూనివర్సిటీఎస్ఎఫ్ డి.కన్వీనర్ ప్రశాంత్, కోకన్వీనర్ సింధూజ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మహేశ్వరీ,ఉపాధ్యక్షులు భాను,శివ మార్తాండ్, భాస్కర్ అలాగే యువకుమార్, మమత, శైలజ, మౌనిక, అర్చన,క్రితిక అఖిల్,అశోక్,భరత్, శివ, సాయిచరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్

**అమరచింత ఏప్రిల్ 24,ప్రభాతవార్త :** రైతులు దళారీలకు వరి ధాన్యం విక్రయించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ యాదవ్ రైతులను కోరారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఓ ప్రైవేట్ వెంచర్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఆమె అన్నారు.రైతులు పండించిన వరి ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో పాటు 500 బోనాసిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆమె అన్నారు. అలాగే రైతులకు పెట్టుబడి సహాయంతో పాటు రైతులకు రుణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆమె అన్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వానికి రైతులు అండగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు



వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ జింక సువర్ణ

అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీ కాంతరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, శ్యాం కుమార్, కమలాకర్ గౌడ్, కౌన్సిలర్ మాధవి, కాంగ్రెస్ పార్టీ స్టీల్ మండల అధ్యక్షులు ప్రకాశం, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు నాయక్, ప్రభుదాస్, శ్రీధర్, నరేష్ యాదవ్, కన్నా, కో ఆప్షన్ తోఫిక్, సత్య రెడ్డి, మహిపాల్, బుచ్చిరెడ్డి, తిరుపతి, పిఏసిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ల పేరుతో డబ్బులు వసూలు చేయడం సరికాదు

- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాయకులు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు

**నర్వ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** నర్వ మండల కేంద్రములోనీ గ్రామ పంచాయతీకార్యాలయంలో బర్త్, డెత్, మ్యారేజ్ సర్టిఫికేట్‌ల పేరుమీద అక్రమంగా డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని, ఒక్కో సర్టిఫికెట్ కు రూ.ఐదు వందల వరకు వసూలు చేసి రశీదులు సైతం ఇస్తున్నారని ఇది సరికాదని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నర్వ మండల ఉపాధ్యక్షులు వాహిద్,కోఆర్డినేటర్‌మహేష్,జిల్లా ఉపాధ్యక్షులుకే యం.మహేందర్ పేర్కొన్నారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న తర్వాత దరఖాస్తులను అప్రూవల్ చేయడానికి డబ్బులు వసూలు చేయడం సమంజసం కాదన్నారు. బీద వాళ్ళు,ఆర్థికంగా వెనుకబడిన వాటినుండి కూడా డబ్బులు వసూలు చేయడం అంటే వాళ్ళను ఇబ్బందులకు గురి చేయడమే అన్నారు.ఇలా వసూలు చేయడం అనేది అనధికారికం అవుతుందని,ఎంతోమందినిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇట్టి విషయం పై జిల్లా పంచాయతి అధికారికి ఫోన్ ద్వారా పిర్యాదు చేయడం జరిగిందన్నారు.విచారణ చేసి చర్యలు తీసుకుంటామని డీపీఓ చెప్పడం జరిగిందన్నారు.

**పంచాయతి కార్యదర్శి వివరణ :** నర్వ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సభ సమావేశం నిర్వహించిన సందర్భంలో గ్రామ సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో పంచాయతి అభివృద్ధి కోసం కొన్ని తీర్మాణాలను చేయడం జరిగిందని అందులో కొన్ని కొన్ని పనులకు కొంత వరకు రుసుము వసూలు చేయాలని నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. అలా గ్రామ పంచా యితీ అభివృద్ధికొరకు కొన్ని కొన్ని నిర్ణయాలు తీసుకొనుటకు గ్రామపంచా యతీకి అధికారం ఉంటుందని తెలిపారు.కొందరు మరీ బీదవారు గా ఉండి ఇవ్వలేని పరిస్థితి ఉన్నా వారి నుండి ఎలాంటి రుసుమును తీసు కోవడం లేదన్నారు.గ్రామంలో ఇంటి నిర్మాణాలకు అనుమతి,ఇంటి పన్నులువసూలు తదితరవాటిని వసూలు చేయడానికి,ఒక సంవత్సరానికి కానీ,అవసరం అయినప్పుడు కానీ గ్రామసభలో తీర్మానించి పెంచుకొ నుటకు గ్రామ పంచాయతీకి రైట్స్ ఉన్నాయన్నారు.కొందరు దీనిని కావాలని బయటకు తీయడంలో అర్థం ఏముందో తెలియడం లేదన్నారు.


గ్రామపంచాయితి కార్యాలయము
3072

డబ్బులు తీసుకొని రశీదు ఇచ్చిన దృశ్యం

# యువతే వికసిత్ భారత్‌కు బలం

(మొదటి పేజీ తరువాయి)



**ఒలింపిక్ లో పతకాలు సాధించాలి : ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం...** ఈ మహోత్సవం ద్వారా విద్యార్థుల్లో టీంవర్క్, క్రమశిక్షణ, సామాజిక చైతన్యం వంటి విలువలు పెంపొందుతాయని విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో క్రీడల అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుపుతూ ఒలింపిక్స్‌లో భారత్ అత్యధిక పతకాలు సాధించే లక్ష్యంతో పలు ప్రణాళికలు అమలు చేస్తున్నారని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడు కాబట్టి రాష్ట్రంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.దేశానికి తెలంగాణరాష్ట్రం నుంచి ప్రతిక్రీడలో ప్రాతినిధ్యం వహించడమే కాదు,ఒలింపిక్ లాంటిక్రీడలో పాల్గొని పతకాలు దేశానికి అందించాలనే లక్ష్యంతోఅంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపన వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ క్రీడలను ప్రోత్సహిస్తే యువతలో మంచిమార్పు వస్తుందని అన్నారు.గ్రామాలు, మండలాలు, పట్టణాల్లో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించాలనిపిలుపునిచ్చారు.ఈ మహోత్సవం వేలాది మంది క్రీడాకారుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన కార్యక్రమమని తెలిపారు.పాఠశాలలువిద్యతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలపై కూడా దృష్టి పెట్టాలని, పిల్లల్లో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలనుపెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమం విజయ వంతం కావడానికిసహకరించిన ప్రజాప్రతినిధులు,అధికారులు, క్రీడాకారులు,ఉపాధ్యాయులు, మీడియా ప్రతినిధులు ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



100 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి రూ.50వేలు అందుకున్న మిడ్జిల్ మండలం మల్లాపురానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి కుమార్తె పౌర్ణమి. చిత్రంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి ముచ్చర్ల జనార్దన్ రెడ్డి.

# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలు కల్పించవచ్చని ,సమగ్రంగా చూస్తే, ఉపాధి సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యాల ను చేరుకునేందుకు బ్యాంకింగ్ రంగం చురుకుదనం ప్రదర్శించాలని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఎంపీ డా. మల్లు రవి జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై పలు కీలకశాఖలఅధికారులతో విస్తృత సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జరిగిన దిశ ఈ సమావేశంలో బ్యాంకింగ్ రంగం నుండి జాతీయ రహదారులు, రోడ్లు భవనాల నిర్మాణం, అంగన్‌వాడి కేంద్రాల అభివృద్ధి, నీటిపారుదలశాఖ ప్రాజెక్టులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, ఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్‌శాఖ పనితీరుపైఅధికారులు సమగ్ర నివేదికలు సమర్పించారు. మిషన్ భగీరథ అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఎంపీ,గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా ఎక్కడా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యా రంగానికి సంబంధించిన అంశాలపై కూడా సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీలు),ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ గురుకుల పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఫలితాలు, మౌలిక సదుపాయాలపై ఎంపీ సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంతో పాటు,వసతి, ఆహారం, భద్రత వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ,గిరిజన సంక్షేమశాఖలకు చెందిన వసతి గృహాల పరిస్థితిపై కూడా ప్రత్యేకంగా చర్చిస్తూ, అక్కడి పరిస్థితులను తరచుగా పర్యవేక్షించాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలుపై సమీక్షిస్తూ ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మైనారిటీ సంక్షేమ శాఖల పనితీ రును పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా,సమయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ అధికారులకు దిశానిర్దేశం చేశారు.బ్యాంకింగ్ రంగం ద్వారా రుణాల మంజూరు, స్వయం ఉపాధి అవకాశాల పెంపుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.వైద్యఆరోగ్యశాఖ,మెడికల్ కళాశాల, నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సేవలపై కూడా ఎంపీ గారు సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది లభ్యత, ఔషధాల సరఫరా, పరికరాల వినియోగం, అత్యవసర సేవల సామర్థ్యంపై అధికా రులను ప్రశ్నించారు.ప్రజల సంక్షేమం జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధించ డమే లక్ష్యమని పేర్కొన్నారు.శాఖలమధ్య సమన్వయం పెంపొందించి, ప్రజలకు మెరుగైన సేవలుఅందించేందుకు ప్రతి అధికారిబాధ్యతతో పని చేయాలని సూచించారు.ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు స్పందనాత్మకంగా వ్యవహరించాలని ఎంపీ పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని,ఆదిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాఖలవారీగా సమీక్షించిన ఎంపీ ,అధికారులు తమ పరిధిలోని పథకాలను ప్రజలకు చేరవేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యేలు డా.వంశీకృష్ణ,రాజేష్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డిలుతమతమ నియోజకవర్గ పరిధిలోని సమస్య లపై అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సౌకర్యాలను కల్పించేలా బాధ్యత యుతంగా అధికారులు పనిచేయాలని, ప్రజా ప్రతి నిధుల సహకారం తీసుకొని సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు,దిశా కమిటీ సభ్యులు ఏం భగవంతు రెడ్డి, చెన్నయ్య, మణెమ్మ , డాక్టర్ వెంకట్, జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఫ్రెషర్స్ పార్టీ

**మహబూబ్‌నగర్, ఏప్రిల్24, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం యూనివర్సిటీ పీజీ కాలేజ్ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ॥ జి.ఎన్ శ్రీనివాస్, పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ॥ పూస రమేష్ బాబు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ హెచ్‌ఓడి మాధురి మోహన్, ఆచార్యులు డా. ఆర్.చంద్రశేఖర్,డా.బి పర్వతాలు, ఎంఎస్‌డబ్ల్యు విద్యార్థులు భరత్ బాబు, శేఖర్,మశ్చందర్,ఆంజనేయులు,రాకేష్, అరవింద్, కీర్తి, సంగీత, హార్షిత, సునీత, రమణ, అంబికా, రేణుక, జయంతి పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నారో వాటినివెంటనే ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలని సీఎంను కోరారు.వేల మంది కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తూ వరంగల్ జిల్లా కార్మికుడు శంకర్ గౌడ్ తాను చనిపోతూ వేల మంది కార్మికుల జీవితాల్లో వెలుగులునింపారన్నారు.ఎవరు కూడా ఎలాంటి ప్రాణహాని చేసుకోరాదని, ఇలాంటి పరిస్థితులు భవిష్యత్తులో పునరావతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని కార్మికులతో చర్చించివారి సమస్యలను పరిష్కరించేవిధంగా ప్రయత్నం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జిల్లా సీనియర్‌నాయకులు గడ్డంకృష్ణారెడ్డి,మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, రిజ్వాన్, పూదూరు చిన్నయ్య, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన పియు వీసీ



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ॥ జి.ఎన్. శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబ్‌నగర్ జిల్లా స్టేడియం ప్రాంగణంలో నిర్వహించిన ప్రధాన్‌మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్- 2026 బహుమతి ప్రదానోత్సవ్ ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్‌ను విసి కలిశారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో జరుగుతున్నవిద్యా,పరిశోధన క్రీడాఅభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకువిశ్వవిద్యాలయం తీసుకుంటున్న చర్యలను ఆయన తెలియజేశారు.

## ఏఐ టెక్నాలజీకి విద్యార్థులు బానిసలు కావద్దు

**వెల్దండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** మండలంలోని వందేమాతరం ఫౌండేషన్ మై విలేజ్ మోడల్ విలేజ్ మరియు శృతిలయ కల్చరల్ అకాడమీ వారి సంయుక్త ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో వేసవి శిక్షణ పోస్టర్‌నునిర్వాహకులతో కలిసి తహసీల్దార్ కార్తీక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మండల మోడల్ పాఠశాలలో నేటి నుండి నుండి మే15 వరకు20 రోజులు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించుచున్న సందర్భంగామండలంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంఛార్జి శ్రీరామ్, బ్రాంచ్ ఇంఛార్జిలు గోరేటి మల్లేష్, రవళి, పావని, శ్రీకళ పాల్గొన్నారు.

## బాధితునికి ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే

**వెల్దండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** మండలంలోని రాచూరు గ్రామానికి చెందిన పంబాల జంగయ్యకు సీఎం సహాయ నిధి నుండి మోకాళ్ళ శస్త్ర చికిత్స కొరకు మంజూరైన రూ.లక్ష 50 వేల ఎల్ఓసి చెక్కును హైదరాబాదులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఒకవరం లాంటిదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పడకండి వెంకటేష్ ఉన్నారు.

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

**పెద్దమందడి ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పెద్దమందడి మండలం కేంద్రంలోని గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దమందడి సర్పంచ్ సూర్య గంగమ్మ రవి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరూ సహకరి సహకరించాలన్నారు. మన గ్రామ అభివృద్ధి చెందాలంటే మిషన్ ఈ భగీరథ త్రాగునీరు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా వివిధ గ్రామాలలో కూడా గ్రామ సభలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధి కారులు,గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్మికులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదినం వైశాఖ శుద్ధ దశమి ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు జీవో జారీ చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో పట్టణ, మండల,ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్, అవోప అనుబంధ సంఘాల నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్‌రెడ్డి చిత్రపటానికిక్షీరాభిషేకం నిర్వహించి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం వాసవిమాత జన్మదిన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఆర్యవైశ్యులు అందరికీ ఇది ఎంతో గర్వకారణమని ముఖ్యమంత్రికిఆర్యవైశ్యుల తరఫునకృతజ్ఞతలు చెబుతున్నట్లు జూలూరు రమేష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, ఆర్యవైశ్య మహాసభఅధ్యక్షుడు వాసాశేఖర్, కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారిఅప్పయిపల్లిశ్రీనివాస్,ఆవోప అధ్యక్షుడు కల్మిచర్ల రాఘవేందర్, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ చిగుల్లపల్లి శ్రీధర్, గుగ్గిల శంకర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదంహరీష్,జోన్ చైర్మన్ బాదం రఘు,కల్వ ఆంజనేయులు, కల్వరమేష్, గంప వెంకటేష్, కంది ప్రవీణ్, పాపిశెట్టి శ్రీనివాస్, గుబ్బ కిషన్, గందే రవి, శివ రాఘవేందర్, కల్వ కిషోర్, పాపిశెట్టి ప్రసాద్, చెరుకు మనోహర్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

## ఉపాధి హామీ పని చేసిన డబ్బులను చెల్లించాలి

**రేవల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** రేవల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ పని నీ సందర్శించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యమ్. ఆంజనేయులు,ఉపాధ్యక్షులు మహబూబ్ పాషా వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యమ్. ఆంజనేయులు మాట్లాడారు. కూలీలు తమ సమస్యలను ఎల్లపుచ్చుతూ మూడు నెలల నుంచి పనిచేస్తున్న కూలీ డబ్బులు రాలేదని, పని ప్రదేశానికి మూడు కిలోమీటర్లు దూరం కాలినడకనె రాకపోకలు జరుగుతున్నాయని, పే స్లిప్పులు ఇవ్వడం లేదని, ఇందిరా ఆత్మీయ భరోసా కింద పేదలకు సంవత్సరానికి 12వేల రూపాయలు ఇవ్వడం లేదని, 300 రూపాయల కూలి కడుపు నింపటం లేదని,రోజుకూలి 800ఇవ్వాలని, వ్యవసాయంలో యంత్రాలు రావటంమూలంగా పని దినాలు పడిపోయాయి. కాబట్టి ఉపాధిలో ప్రతి జాబ్ కార్డ్ కు 200 పని దినాలు కావాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. కాబట్టి ఉపాధి సిబ్బందికి కూడా వెంటనేబకాయి వేతనాలుచెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నినాదాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మంగలి వెంకటస్వామి, బాలస్వామి, భారతి, పర్మి లక్ష్మి,శ్యామల,విజయ, స్వామి, కాళ్ళ బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.